# దీపావళికి ఇంట్రడక్షన్ జ్యోతిష్యం – విజ్ఞానం

మన నవీన వైజ్ఞానికులు ఖగోళ శాస్త్రాన్ని, ఒక విజ్ఞానం గా మాత్రమే స్వీకరిస్తారు. కానీ జ్యోతిష్యాన్ని ఆ ఫలితాలు అంగీకరించలేరు. మరి కొందరు, ఆకాశంలోని గ్రహాల ప్రభావం మనపై ఏ మాత్రం ఉండనే ఉండదు అని అంటారు.

ఇక గ్రహాల ప్రభావం, భారతీయ దృష్టి కోణంలో, ఋషుల జ్ఞానం తో పరిశీలిస్తే:

1. ఈ బ్రహ్మాండమంతా పరస్పర సంబంధం కలిగి ఉంది.
2. ఎక్కడ ఏమి జరిగినా ఆ సంఘటన ప్రభావం బ్రహ్మాండ మంతటా ఉంటుంది. అయితే, ఒక చోట అది ఎక్కువ ఉండవచ్చు, మరొక చోట తక్కువ ఉండవచ్చును.
3. ఈ హెచ్చు తక్కువలు రెండు పిండాండముల మధ్య ఆకర్షణ శక్తి, దాని పరిణామ గుణకం, దూరం, వర్గం యొక్క నిష్పత్తి ని అనుసరించి ఉంటుంది. ఉదా:

**<u>1.</u>** **<u>చంద్రుడు:</u>** భూమిపై చంద్రుని ఆకర్షణ శక్తి వలన, సముద్రం లో ఆటు పోటు వస్తాయని మీకందరికీ తెలుసు కదా. సముద్ర తీరాలలో, (సముద్రం మొత్తం అంతటా) ప్రతి రోజు, 24 గంటల 50 నిముషాలలో, 2 సార్లు ఆట్లు, 2 సార్లు పోట్లు వస్తాయి. ఈ ఆకర్షణ శక్తి, చంద్రునికి సమీపంగా ఉన్న పరమాణువులపై అధికంగా ఉంటుంది. దూరంగా ఉన్న పరమాణువుల పై తక్కువగా ఉంటుంది. ఇది సహజమైనది. భారతీయ ఋషులకు వీటన్నిటి మీద సమగ్రమైన జ్ఞానమున్నది. ఇది వారికి తపస్సు వల్ల లభించినది.

**<u>2.</u>** **<u>"భూమి":</u>**

1. భూమి ఒక గట్టి (ఘన పదార్థము) మాత్రమే కాదు.
2. భూమిలో ఉన్న ఈ దృఢమైన పదార్థం పైన సైతం ఎన్నో మార్పులు వస్తాయి. ఎలాగంటే సముద్రంలో అలలు వచ్చినట్లు, భూమిలో సైతం వైబ్రేషన్స్ ఉన్నవి.
3. ఆ మార్పు భూమిలో ఎలా ఉంటుందంటే, ఆ భాగంలో, 20 సెంటిమీటర్లు, (అనగా 9 అంగుళాలు) మేర పైకి భూమి ఉబ్బుతుంది. లేదా, ఎంతో క్రుంగి పోతుంది. ఇది భూమిలో సంభవించే మార్పులు.

4. సరే, ఇక మానవ శరీరంలో చూస్తే, రక్తం శరీరం అంతా ప్రవహిస్తుంటుంది. భూమికి, సముద్ర జలం ఎలాగో మనిషికి – శరీరంలో రక్తం అలాగే సముద్ర జలం వలె ఏర్పాటు అయి ఉన్నది. మానవ శరీరంలో రక్త ప్రసారం ప్రభావం అతని మనస్సుపై ఉంటుంది. ఈ మనస్సు పై మీలోని చంద్ర నాడి ప్రభావం చూపిస్తుంటే, ఆ చంద్ర నాడి, నిరంతరం, చంద్ర గ్రహ ప్రభావంలో చంద్ర గ్రహ శక్తి తో ఛార్జ్ అవుతూ ఉంటుంది. అందుకే మానవులు కొన్ని సార్లు ఉత్సాహంగా, ఉత్తేజంగా, సంతోషంగా ఉంటారు. కొన్ని సార్లు కృంగి పోతూ, డిప్రెషన్ లోకి వెళ్లిపోవుటకు కారణం చంద్ర గ్రహమే. చంద్ర కిరణాల శక్తికి, ఎలాగా సముద్రమే, ఎంతో ఉవ్వెత్తున వేగంగా పైకి లేస్తుందో, అలాగే మానవ శరీరంలోని రక్త ప్రసరణ అత్యంత వేగంగా, విచిత్రంగా ఉంటుంది. రక్త ప్రసరణ ప్రభావం మనస్సు పై ఉంటుంది. మనిషి లోని రక్తం, చంద్ర కిరణాల చేత, తీవ్రంగా ప్రభావిత మవుతుంది. చంద్ర గ్రహం, మానవులకు చాలా దూరంగా ఉన్న మనస్సు స్థితి లో శక్తి లేని వారికి, ఉద్వేగం, పట్టరాని ఆవేశం, ఉన్మాదం వంటి స్థితులకు గురి అవుతుంటారు. దీనికే రేమిడీగా ప్రతి రోజు ఖడ్గ మాల చదివితే, అందులో, న్యూమూన్ తర్వాత వచ్చే పాడ్యమి నుండి పౌర్ణమి వరకు వచ్చే తిథి దేవతల పేర్లు పలకటం వలన, ఈ ఉద్వేగం, ఉన్మాద స్థితులకు, మనస్సు లోను కానివ్వని బీజ మంత్రాలు, ఈ నామాలలో నిక్షిప్తమై యున్నవి. ఖడ్గమాల చాలా చాలా శక్తి వంతమైనది. ఈ ఖడ్గ మాల స్తోత్రం మీకు గొప్ప రక్షణ కవచం వంటిది. ఎంత పవర్ ఫుల్ అయినదో చెప్పతరం కాదు.

**3. సంపాతముల గతి- వేగం:** Precession Egniloyer

నక్షత్రాలకన్నా సంపాతములు వెనకకి జరిగి పోవుచూ ఉంటాయి. ఇదంతా గ్రహాల ఆకర్షణ శక్తి వల్ల జరుగుతుంది. మనం నివశించే భూమి పూర్తిగ గుండ్రంగా లేదు. భూమధ్యరేఖ పై కొంత పైకి లేచి ఉంటుంది. దీని వలన, సూర్యుడు, చంద్రుడు, ఇతర గ్రహాల ఆకర్షణ శక్తి, భూమి మీద నుండి ప్రక్కకు జరిగిపోతుంది. ఆ శక్తి భూమి కేంద్రాన్ని, బొంగరం లా తడబడే విధంగా త్రిప్పుతూ ఉన్నది. భూమి ధృవం, దాదాపు 26000 సం.లకు కేంద్రం నుండి 47”వ్యాసం ఉన్న క్షేత్రంలో పరిక్రమిస్తుంది.

**సూర్య గ్రహం – వికిరణం (Radiation):**

ఈ బ్రహ్మాండంలో ప్రతి వస్తువులోనూ, నిరంతరం, రేడియేషన్ జరుగుతూ ఉంటుంది. ఒక్కొక్కసారి తక్కువగా; మరొక్కసారి ఎక్కువగా, ఇది జరుగుతూ ఉంటుంది. దీనికి మంచి ఉదాహరణ, సూర్యుని చేత, ప్రకటింప బడే, రేడియేషన్.

సాధారణంగా, సూర్యునిలో నల్లని మచ్చలు కనపడతాయి. ఈ మచ్చల చక్రం తిరగటమునకు సమయం 11 సంవత్సరాలు. లేక, 5 లేక 6 సం. ఇవి బాగా తక్కువై, మరలా సైతం ఎక్కువౌతాయి. వీని ఆకర్షణ ధృవం 11 సం. విపరీతమవుతుంది. ఈ ఆకర్షణ ధ్రువ చక్రాలు 11*2 = 22. 22 సం.లకు, మళ్ళీ మొదటి స్థితికి వస్తాయి.

ఈ నియమిత చక్రాలు, సూర్యునిలో ultra Violet వికిరణం, X కిరణాలు, విద్యుత్ కణాలు, సూర్యుని వదిలి ఖాళీ ప్రదేశంలో సౌర వాయువులా వెళ్తాయి. అపుడు వాని ప్రభావం భూమిపై ఉంటుంది. సూర్యుని లో మచ్చలు చాలా ఎక్కువైనపుడు, సూర్యునిలో, రేడియేషన్ అధికమై, total భూమికి ఉత్తర భాగంలో ఉష్ణోగ్రతలు, మామూలు కంటే అధికంగా పెరుగుతాయి.

**సూర్యునిలో తుఫానులు**: సూర్యునిలో అప్పుడప్పుడు మిక్కిలి శక్తివంతమైన తుఫాన్లు ఏర్పడుతాయి. వీటి ప్రభావం వలన భూమి మీద, అతి విచిత్రంగా స్తబ్ధత ఏర్పడుతుంది. 1989 సూర్యుని నుండి విద్యుత్ కణాల వర్షం కురిసింది.

**గ్రహాల రేడియేషన్**: పై విధంగానే అన్ని గ్రహాల నుండి రేడియేషన్ జరుగుతుంటుంది. వాని ప్రభావం తప్పక మానవులపై పడుతుంది. అయితే ఆ రేడియేషన్ అధికమా? లేక స్వల్పమా? అనునది ఆ రేడియేషన్ ఫోర్సు ని శక్తిని బట్టి ఉంటుంది.

**భారతీయ ఆయుర్వేదంలో: సూర్య కిరణ చికిత్స:**

రంగురంగులు అనేక 7 రంగులు, వేరువేరుగా ఉన్నగాజు సీసాలు తీసుకొని, నీరు నింపి, ఆ సీసాలు ఒక నిర్ణీత సమయంలో, ఉంచితే, ఆ నీటి గుణంలో మార్పు వస్తుంది. శరీరానికి, ఏ రంగు తగ్గితే, ఆ నీటి ని ఇస్తారు. ఇదే సూర్య కిరణ చికిత్స.

**అయిస్కాంత చికిత్స: మాగ్నెట్ థెరపీ:**

ఇతర గ్రహాలలో సైతం, ఆకర్షణ శక్తి గుణం ఉన్నది. ఆ గ్రహం, పరిధి ఎంత చిన్నదైనా, కొంతైనా, తేలిక పాటి ఆకర్షణ శక్తి ప్రభావం భూమి మీదున్న అన్ని ప్రాణులపై

పడుతుంది. ఒక వస్తువుపై సూర్య కాంతి పడినపుడు, ఆ వస్తువుకున్న రంగు లోనే గ్రీన్ గ్లాస్ లో పడిన సూర్య కాంతి గ్రీన్ గానే కనపడుతుంది. అలాగే Mars కుజ గ్రహం, దీనినే మంగళ గ్రహం అనియు అంటారు. కుజ గ్రహం నుండి, పరావర్తనం చెందిన కాంతి, తప్పక ఎర్రగానే, కనబడుతుంది.

ఇలాగ కొన్ని అంశాల ద్వారా, గ్రహాల ప్రభావం జీవరాశులు అందరిపై, మానవులపైనా ఉంటుందని తెలుస్తుంది. వేద ఋషులు తమ తపో శక్తి తో ప్రకృతిని ఎంతో పరిశీలించి, మానవుని ప్రారబ్ధ కర్మల ఫలాన్ని తగ్గించే విధంగా, పూర్వ జన్మ పుణ్యాలు లేనిచో, ఉన్న పాపాన్ని తొలగించుకొని, పుణ్యాలు పొందే విధంగా, శక్తివంతమైన ఉపాసనలు, పండగలు, హోమాలు రూపొందించారు. అందులో ఒకటి "దీప కిరణముల చికిత్స". ఇదే క్రమంగా దీపావళి పర్వ దినమైనది. ఈ దీప కిరణములు ప్రతిరోజూ, తీసుకుంటే, ఆరోగ్యంగా, తేజోవంతంగా ఉండగలరు.